# రవాణా

# (Transport )

**రహదార్ల నిర్మాణం మరియు అభివృద్ధి**

- 1959 లో పంచాయితీరాజ్ వ్యవస్థ ఏర్పడిన తరువాత స్థానిక రహదారులు పంచాయితీ రాజ్ శాఖ అధీనంలోకి వచ్చాయి.
- 1998 లో NHAI సంస్థ జాతీయ రహదార్లను వెడల్పు చేయడం మరియు వాటి ప్రమాణాలను మెరుగుపరిచే ఉద్దేశంతో National Highway Development Project ( NHDP ) ని ప్రారంభించింది.
- NHDP ప్రాజెక్టును 2 ఫేజ్ లలో చేపట్టారు. అవి

1. **NHDP ఫేజ్ – I : ( స్వర్ణ చతుర్భుజి ప్రాజెక్టు )**

- భారతదేశంలోని అతిపెద్ద సాంస్కృతిక, వ్యవసాయాధారిక, పారిశ్రామిక కేంద్రాలను అనుసంధానించడానికి ఈ ప్రాజెక్టు ఉద్దేశించబడింది.
- ఈ ప్రాజెక్టులో భాగంగా ఆంధ్రప్రదేశ్ లో అనుసంధించబడిన ప్రధాన నగరాలు :
  1. శ్రీకాకుళం 2. విజయనగరం 3. విశాఖపట్నం 4. రాజమండ్రి 5. విజయవాడ 6. గుంటూరు 7. ఒంగోలు 8. నెల్లూరు మొ||వి
- ఈ ప్రాజెక్టు లో జాతీయ రహదార్లను 4 లైన్లు మరియు అంతకంటే ఎక్కువ లైన్ లుగా అభివృద్ధి చేశారు.

2. **NHDP ఫేజ్ – II**

- దీనిలో భాగంగా North – South Corridor ( శ్రీనగర్ – కన్యాకుమారి) మరియు East – West Corridor (silchar (అసోం) -పోరుబందర్) ను అనుసంధానించారు. దీని మొత్తం – 7300 కి.మీ
- ఆంధ్రప్రదేశ్ గల జాతీయ రహదార్లను నిర్వహించే బాధ్యత ఆంధ్రప్రదేశ్ యొక్క R&B శాఖ వారిదే. కానీ వాటి నిర్వహణకు అయ్యే ఖర్చును NHAI వారు భరిస్తారు.

**జాతీయ రహదారులు ( National Highways)**

- ఇవి దేశ రాజధానిని రాష్ట్ర రాజధానులు, ఇతర ముఖ్యమైన పట్టణాలతో కలుపుతాయి.
- ఆంధ్రపదేశ్ లో గల జాతీయ రహదారుల సంఖ్య : 36 (6859.66 Km)

1. NH – Density = 13.72 Km / 1ల|| జనాభా ( AP లో )

   = 10.89 Km/ 1ల|| జనాభా ( భారత్ లో )

2. విస్తీర్ణ పరంగా ప్రతి 1000 Sq.మ – 41.46 Km ( AP లో )

   ప్రతి 1000 Sq.మ – 40.00 Km ( భారత్ లో )

3. ఆంధ్రప్రదేశ్ లో అతి పొడవైన జాతీయ రహదారి : NH – 16 ( ఇది స్వర్ణ చతుర్భుజిలో భాగం )

4. ఆంధ్రప్రదేశ్ లో అతి తక్కువ పొడవైన జాతీయ రహదారి : NH – 326

**రాష్ట్ర రహదారులు ( State Roads )**

- ఇవి రాష్ట్ర రాజధానిని జిల్లా ముఖ్య పట్టణాలతో కలుపుతాయి.
- వీటిని R&B డిపార్టుమెంటు వారు నిర్వహిస్తారు.

**ప్రధాన జిల్లా రహదారులు ( Major District Roads )**

- ఇవి తాలూకా కేంద్రాలను, మార్కెట్ కేంద్రాలను రాష్ట్ర రహదారులతోను, రైల్వే స్టేషన్ లతోనూ కలుపుతాయి.
- వీటి నిర్వహణ జిల్లా పరిషత్ అధ్వర్యంలో ఉంటుంది.

**గ్రామీణ రహదారులు ( Rural Roads)**

- ఇవి గ్రామాలను ఇతర గామాలతో, తాలూకా కేంద్రాలతో, జిల్లా రహదారులతో కలుపుతాయి.
- ప్రధాన జిల్లా రహదారులు (ప్రధాన జిల్లా రహదారులు + గ్రామీణ రహదారులు)

**పంచాయితీరాజ్ రోడ్లు**

- 2017 ఏప్రిల్ 1 నాటికి, ఆంధ్రప్రదేశ్ లో పంచాయితీ రాజ్ రోడ్లు ( గ్రామీణ రోడ్లు ) పొడవు : 79,078 కి.మీ. దీనిలో

**రహదారి భద్రత**

- ప్రమాదాలు జరిగే పరంగా - 1st – ఉత్తరప్రదేశ్ , 7th ఆంధ్రప్రదేశ్
- ప్రమాదాల నివారణకి రహదారి భద్రత విధానం – 2015 ని ఆంధ్రప్రదేశ్ ప్రవేశ పెట్టింది.
- దీని ప్రకారం ప్రతి సంవత్సరం – 15% రోడ్డు ప్రమాదాలు తగ్గించాలి.
- సుప్రీం కోర్టు – రహదారి భద్రత పై సుప్రీం కోర్టు కమిటీని ఏర్పాటు చేసింది. ఇది రహదారి భద్రత పై ప్రతి 3 నె|| ఒకసారి సమీక్షించును. అన్ని రాష్ట్రాలు రహదారిభద్రత నిధి ఏర్పాటు చేయాలి. 10 కోట్ల మూలధనంతో ఏర్పడింది.

- కేంద్రం Electric Mobility Policy – 2018-23 తీసుకొచ్చింది.
- Central Motor Vehicles Rules, 1989 ని సవరించి 7th జూన్ 2023 లోపు Electric Vehicles కొన్నవారికి రిజిస్ట్రేషన్ Fee, టాక్స్ ఒన్ Motor వెహికల్స్ కట్టనవసరం లేదు అని తెలిపింది.

**ఆంధ్రప్రదేశ్ లో మోటారు వాహనాల గణాంకాలు**

- ఆంధ్రప్రదేశ్ లో రవాణా శాఖ రోడ్డు రవాణా వ్యవస్థను నియంత్రిస్తుంది.ఈ శాఖ లైసెన్స్ లు జారీ చేయడం,మోటారు వెహికల్స్ రిజిస్ట్రేషన్ చేపట్టడం,రవాణాకు అనుమతులు ఇవ్వడం,మోటారు వాహనాల ట్యాక్స్ ను వసూలు చేయడం,వాహన అతిక్రమనలను అదుపుచేయడం వంటి కార్యక్రమాలు చేపడుతుంది.
- ఆంధ్రప్రదేశ్ లో రహదారి భద్రత మరియు మోటారు వాహనాల కాలుష్యాన్ని నియంత్రించే నోడల్ ఏజెన్సీ – రవాణాశాఖ.

**ప్రధానమంత్రి గ్రామ సదక్ యోజన (PMGSY)**

- 2000 అక్టోబర్ 2 న ప్రకటించి,2000 డిసెంబర్ 25 నుండి అమలులోకి తెచ్చారు.
- 500 మరియు అంతకంటే ఎక్కువ జనాభా కలిగిన రోడ్డు సౌకర్యం లేని మైదాన గ్రామాలకు 2003 నాటికి, 250 మరియు అంతకంటే ఎక్కువ (500 కంటే తక్కువ ) జనాభా కలిగి రోడ్డు సౌకర్యం లేని కొండ, గిరిజన , ఎడారి గ్రామాలకు 2007 నాటికి రోడ్డు సౌకర్యం కల్పించడం దీని లక్ష్యం.
- ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్రస్థాయి **రోడ్డు భద్రతా మండలిని** ఏర్పాటు చేశారు. దీనికి చైర్మెన్ **రాష్ట్ర ముఖ్యమంత్రి** వ్యవహరిస్తారు.

**రైలు రవాణా**

- ఆంధప్రదేశ్ లో మొట్టమొదటి రైల్వే లైన్ ను ప్రారంభించినది – 1862 ( పుత్తూరు – రేణిగుంట) (చిత్తూరు జిల్లా ) 1864 లో రేణిగుంట నుండి రెడ్డిపల్లి ( కడప జిల్లా ) వరకు విస్తరించారు.
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడక ముందు ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలలో మద్రాస్, సదరన్ మహారాష్ట్ర రైళ్లు నడపబడేవి. తెలంగాణా ప్రాంతంలో నిజాం స్టేట్ రైళ్ళు నడపబడేవి.
- ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014 లోని 13 వ షెడ్యూల్ ప్రకారం, ఆంధ్రప్రదేశ్ లో ఒక నూతన రైల్వేజోన్ ను ఏర్పాటు చేయాలి. ఈ జోన్ ను విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటు చేశారు.
- ఆంధ్రప్రదేశ్ లో బ్రాడ్ గేజ్ రైలు మార్గాలు మాత్రమే ఉన్నాయి. మీటర్ గేజ్, న్యారోగేజ్ మరియు ఇతర రైలు మార్గాలు లేవు.

| <u>**రైల్వే గేజ్ లు**</u> | <u>**వెడల్పు**</u> |
|---|---|
| బ్రాడ్ గేజ్ | 1,676 మీ. |
| మీటర్ గేజ్ | 1,000 మీ. |
| న్యారో గేజ్ | 0.762 మీ. |
| లైట్ న్యారో గేజ్ | 0.610 మీ. |

- ఆంధ్రప్రదేశ్ లో **రైల్వే గ్యారేజ్ రీసెర్చ్ వర్క్ షాప్** గల ప్రదేశం – **తిరుపతి ( చిత్తూరు )**
- ఆంధ్రప్రదేశ్ లో **రైల్వే వ్యాగస్ వర్క్ షాప్** గల ప్రదేశం **– గుంటుపల్లి ( కృష్ణా )**